కవర్‌పేజి

# రైతుల సమస్యలు (డిమాండ్లు)

## 29-09-2026 న విడుదల

## ఈ పుస్తకం ప్రజలందరికి ఉచితం

**To.**

గౌ॥ ముఖ్యమంత్రి (తెలంగాణ రాష్ట్రం) గారికి
గౌ॥ వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ మంత్రి గారికి
గౌ॥ శాసన సభ్యులు (తెలంగాణ) గారికి
గౌ॥ పార్లమెంట్ సభ్యులు (తెలంగాణ) గారికి
గౌ॥ రాజ్యసభ సభ్యులు (తెలంగాణ) గారికి
గౌ॥ శాసనమండలి సభ్యులు (తెలంగాణ) గారికి
గౌ॥ప్రింట్,ఎలక్ట్రానిక్,ఆన్‌లైన్,సోషల్ మీడియా గారికి

https://www.newsads.org/raithu

# రైతుల్లో చైతన్యం వచ్చి, చైతన్యవంతులు అయినప్పుడు రైతులే అధికారంలోకి వస్తారు.

జనాభాలో 70% పైన రైతులు, రైతుకటుంబాలు, కౌలురైతులు, రైతు (వ్యవసాయ) కూలీలు ఉన్నారు. అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో వీళ్లలో నుండే అభ్యర్థులు గా నిలబడితే, వీళ్ల ఓట్లను వీళ్ల అభ్యర్థులకే వేసుకుంటే రైతులే ఎంఎల్ఎలుగా, ఎంపిలుగా గెలుస్తారు. రాష్ట్రమంత్రులు, కేంద్రమంత్రులు అవుతారు. ముఖ్యమంత్రులు మరియు ప్రధానమంత్రి అవుతారు. కానీ, రైతుల్లో చైతన్యం రాకపోవడం వల్ల, మన ఓట్లు మన అభ్యర్థులకే వేసుకుంటే మనమే అధికారంలోకి వస్తామనే ఆలోచన చెయ్యట్లేదు. వివిధ రాజకీయ పార్టీ లకు చెందిన అభ్యర్థులను ఎంఎల్ఎ,ఎంపి లుగా గెలి పిస్తున్నారు. 78 సంవత్సరాల అతిపెద్ద ప్రజాస్వామ్య స్వాతంత్ర్య భారతదేశంలో తాము పండించిన పంటలకు తామే ధరల్ని నిర్ణయించుకునే హక్కులు,అధికారం లేదు. బ్రతుకుదెరువుకై, పిల్లల చదువుకై, ఉద్యోగం, ఉపాధి, వ్యాపారం మొ॥గు వాటికోసం పట్టణల్లో, నగరాల్లో నివసిస్తోన్న రైతుకుటుంబాల జనాభా చాలా ఉంది.

# 1. వ్యవసాయం అనేది అవసరం.
## (వ్యాపారం కాదు)

ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా,
ఏ నాయకుడు అధికారంలో ఉన్నా,
అధికారంలో ఉన్న ప్రభుత్వాలు, పాలకులు ..
రైతులకు ఉచిత కరెంట్, రైతుభీమా, రైతుభరోసా (గతంలో రైతుబంధు), పి.ఎం. కిసాన్ లాంటి పథకాలు ఇస్తున్నారు.
రైతులకు రుణమాఫీలు కూడా జరిగినాయి.
వ్యవసాయ పనిముట్లు, పరికరాలు,యంత్రాలు మొ॥వి సబ్సిడీలు అభిస్తున్నాయి.
పథకాలు, రుణమాఫీలు, రాయితీలు, ప్రోత్సాహకాలు మొ॥వి లభిస్తున్నప్పటికీ రైతులు అభివృద్ధి చెందట్లేదు.
ఇంకా అప్పుల్లోనే ఉంటున్నారు.
లోపం ఎక్కడుందంటే..
దళారీ వ్యవస్థను నిర్మూలించనంతవరకు రైతులకు..
ప్రభుత్వాలు ఎన్ని పథకాలు, రుణమాఫీలు, రాయితీలు, ప్రోత్సాహకాలు మొ॥వి ఇచ్చినా రైతులు అభివృద్ధి చెందరు. అప్పుల్లోనే ఉంటారు.

రాజకీయపార్టీలు లేకపోయినా, రాజకీయ పదవులు లేకపోయినా, రాజకీయం చెయ్యకపోయినా జీవిస్తాము.
అన్నిరకాల వ్యాపారం చెయ్యకపోయినా జీవిస్తాము.
క్రికెట్ చూడకపోయినా జీవిస్తాము.
సినిమాలు చూడకపోయినా జీవిస్తాము.
ప్రింట్,ఎలక్ట్రానిక్,ఆన్‌లైన్,సోషల్‌మీడియా లేకపోయినా, ఇంటర్‌నెట్ ను వాడకపోయినా, మొబైల్‌ఫోన్‌లు, కంప్యూటర్లు మొ॥వి వాడకపోయినా జీవిస్తాము.
కానీ, తినడానికి తిండి లేకపోతే బ్రతకలేము.
తిండి లేకపోతే మానవజాతి అంతరించిపోతది.
తినడానికి తిండి కావాలంటే రైతులు వ్యవసాయం చెయ్యాలి. కరోనా సమయంలో అన్నీ బంద్ అయ్యాయి. కానీ, ఒక్క వ్యవసాయమే నడిచింది. వ్యవసాయం బంద్ అయ్యుంటే గనుక మానవజాతి అంతరించిపోయుండేది.
రైతులు బాగుంటేనే ఈ ప్రపంచం బాగుంటుంది.
రైతులు ఇబ్బందుల్లో, కష్టాల్లో, సమస్యల్లో, అప్పుల్లో, నష్టాల్లో ఉన్నారు.
రైతుల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిది.
వ్యవసాయం అనేది అవసరం. వ్యాపారంగా చూడొద్దు.

ప్రభుత్వంలోని వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వారు, మున్సిపల్ కార్పోరేషన్ వారు మార్కెట్లను నిర్మించి రైతులకు ఇవ్వక (కేటాయించక) పోవడం వల్ల, ఉన్నటువంటి కొద్దిపాటి మార్కెట్లను వ్యాపారులకు కేటాయించడం వలన ...

అడ్తి (కమీషన్ ఏజెంట్లు) వ్యాపారులు, హోల్‌సేల్ వ్యాపారులు, రిటైల్‌వ్యాపారులు, గల్లీ వ్యాపారులు, వీధి వ్యాపారులు, బేరగాళ్లు, మాల్‌బేరగాళ్లు చిల్లర వర్తకులు మొ॥వారు తయారయ్యారు. వీళ్లంతా లాభపడుతున్నారు. కానీ, రైతులు మాత్రం తాము పండించిన పంటల్ని, ఆకుకూరల్ని,కూరగాయల్ని మొ॥గువాటిని వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నారు.
అప్పుల పాలవుతూ, అభివృద్ధి చెందటం లేదు.

ప్రభుత్వం మార్కెట్లను కేవలం రైతులకే కేటాయించాలి.
కానీ, వ్యాపారులకు కేటాయిస్తున్నారు.
కొని అమ్మేవారు లాభపడుతుంటే,
కష్టపడి వ్యవసాయం చేసే రైతులు నష్టపోతున్నారు.
దళారీవ్యవస్థ ఉన్నంతవరకు రైతులు అభివృద్ధి చెందరు.

**2.** ప్రతీ గ్రామంలో రైతుబజార్ (మార్కెట్) నిర్మించాలి. రైతులు తాము పండించిన బియ్యం,కూరగాయలు, ఆకుకూరలు,పండ్లు,పూలు,పల్లికాయలు,కంకులు, కందికాయలు & పాలు,పెరుగు,పాల పదార్థములు మొ॥వి ప్రజలకు అమ్ముకునే అవకాశం ఉంటుంది.

**3.** పట్టణాల్లోని ప్రతీ వార్డులో (లేదా) ప్రతీ 5000 జనాభాకు ఒక రైతుబజార్ (మార్కెట్) నిర్మించాలి.

**4.** నగరాల్లోని ప్రతీ డివిజన్‌లో (లేదా) ప్రతీ 5000 జనాభాకు ఒక రైతుబజార్ (మార్కెట్) నిర్మించాలి.

గ్రామ,వార్డు,డివిజన్ స్థాయిల్లో రైతులకు తగినన్ని మార్కెట్లు నిర్మించి, అన్నిమార్కెట్లను కేవలం రైతులకే కేటాయించడం వలన తాము పండించిన అన్నిరకాల పంటల్ని దళారులు,వ్యాపారుల మీద ఆధారపడకుండా నేరుగా మార్కెట్లలో ప్రజలకు అమ్ముకుని అభివృద్ధి చెందుతారు. దళారీవ్యవస్థ 100% నిర్మూలించడుతుంది. గతంలో నిర్మించినటువంటి అన్నిమార్కెట్లను కూడా కేవలం రైతులకే కేటాయించాలి.

**5.** రైతులు తమ భూముల్లో వరి పంట పండిస్తూ మార్కెట్లకు వచ్చి కూరగాయలు,ఆకుకూరలు మొ॥వి కొని,అమ్మితే ..వాళ్లను వ్యాపారులుగానే పరిగణించాలి.

**6.** వ్యవసాయంలో ఖర్చులు పెరిగాయి.
డీజిల్ ధరలు, కూలీల ధరలు, ట్రాక్టర్ కిరాయిలు, మందులు,ఎరువులు,విత్తనాల ధరలు, కోత ధరలు, వ్యవసాయ పరికరాలు, పనిముట్లు, యంత్రాలు మొ॥గు వాటన్నింటి ధరలు పెరిగాయి. కావునా, దొడ్డు వడ్ల ధర క్వింటాలుకు రూ. 3500 సన్నం వడ్ల ధర క్వింటాలుకు రూ.4000 నిర్ణయించాలి. ఎంఎస్‌పి ధరల్ని రైతుసంఘాలతో,రైతుకమిటీలతో చర్చలు జరిపి రైతులకు లాభం కలిగేలా నిర్ణయించాలి.

(ఎ) ఎంఎస్‌పి పేరుతో రైతుల పంటలకు ధర నిర్ణయించడం కాదు. తులం బంగారం గోరంత ఉంటది. తినేది కాదు.తాగేది కాదు. అలంకరణకు మాత్రమే పనికొస్తది. తులం బంగారం ధర రూ॥ 1,000 నిర్ణయించండి.

**7.** తాలు,తరుగు,మట్టి పేరుతో 40 కిలోల వడ్ల బస్తాకి అరకిలో మాత్రమే కటింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలి

**8.** సుతిల్ దారం, గన్నీబ్యాగులు, హమాలీ ఛార్జీలు మొ॥వి ఖర్చులు ప్రభుత్వమే భరించాలి.

**9.** రైతులకు గ్రామ,వార్డు,డివిజన్,పట్టణ,నగర స్థాయిలో తగినన్ని మార్కెట్లను నిర్మించి రైతులకు కేటాయిస్తే..రైతులకు,ప్రజలకు వారసంతలతో,అంగడిలతో అవసరంలేదు.

**10.** ప్రభుత్వ హాస్టల్స్,క్యాంటీన్స్,జైళ్లు,అంగన్‌వాడీ కేంద్రాలుమొ॥వాటికి అవసరమయ్యే కూరగాయలు,ఆకు కూరలు,బియ్యం, పప్పుదినుసులు,పాలు,పెరుగు మొ॥వి నేరుగా రైతుల వద్ద నుండే సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలి. చట్టం చెయ్యాలి.

సరఫరా చెయ్యడానికి టెండర్ వ్యవస్థ రద్దు చెయ్యాలి. టెండర్ వ్యవస్థ వల్ల రైతులకు నష్టం జరుగుద్ది. వ్యాపారులు టెండర్లు దక్కించుకుని రైతుల వద్ద తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు సరఫరా చేస్తారు.

**ఉదా:** రైతుల వద్ద సోరకాయ బస్తాలు,టమాట బాక్సులు రూ॥ 100 లేదా 200 రూ॥ లకు కొని హాస్టల్స్‌కు రూ॥ 500 నుండి 800 రూ॥ లకు సరఫరా చేస్తారు. వ్యాపారులు, సప్లయర్లు లాభపడతారు.

కష్టపడి వ్యవసాయం చేసిన రైతులు నష్టపోతారు.

**11.** ప్రైవేట్ హోటల్స్,క్యాంటీన్స్,కర్రీపాయింట్స్ మొ॥గు వాటికి అవసరమయ్యే కూరగాయలు,ఆకుకూరలు, బియ్యం, పప్పుదినుసులు,పాలు,పెరుగు మొ॥వి నేరుగా రైతుల వద్ద నుండే సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలి. చట్టం చెయ్యాలి.

**12.** ఆన్‌లైన్‌లో కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం పాలు,పెరుగు,పండ్లు,పూలు మొ॥వి అమ్మడాన్ని నిషేధించాలి. చట్టం చెయ్యాలి.

**ఉదా:** కరీంనగర్ చుట్టుప్రక్కల రైతులు కష్టపడి వ్యవసాయం చేసి తాము పండించిన పంటల్ని అమ్ముకోవడానికి వస్తారు. ఆన్‌లైన్‌లో పెద్ద ఎత్తున వ్యాపారం జరిగితే.. లోకల్ (స్థానిక) రైతుల మాల్ అమ్ముడుపోదు. ఎందుకనగా .. ఒక పెట్టుబడిదారుడు పెద్దమొత్తంలో దూరప్రాంతం నుండి కరీంనగర్ కు తెప్పించి అమ్మడం వలన లోకల్ (స్థానిక) రైతుల మాల్ అమ్ముడుపోదు. తక్కువ ధరకు నష్టానికి అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వ్యవసాయం చేసే లోకల్ రైతుల సంఖ్య రోజురోజుకీ తగ్గిపోతుంది.

కావునా,

ఆన్‌లైన్‌లో అమ్మకాలు నిషేధించే చట్టం చెయ్యాలి.

**13.** మార్టుల్లో కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం పాలు,పెరుగు,పండ్లు, పూలు మొ॥వి అమ్మడాన్ని నిషేధించాలి. చట్టం చెయ్యాలి.

అప్పుడే రైతుల సంక్షేమం,అభివృద్ధి సాధ్యం అవుతుంది.

**14.** రైతులు తాము పండించిన పంటలకు తామే ధరలు నిర్ణయించుకునేలా రైతు కమిటీలకు,రైతుసంఘాలకు అధికారం ఇవ్వాలి.ప్రభుత్వం నిర్ణయించే ఎంఎస్‌పి ధరల వలన రైతులకు లాభం లేదు.

78 సంవత్సరాల అతిపెద్ద స్వాతంత్ర్య బారతదేశంలో రైతులకు తాము పండించిన పంటలకు ధరలను నిర్ణయించుకునే హక్కు,అధికారం లేదు.

సిగరెట్,బీడీ,మద్యం,కారు,ఆటో,కూల్‌డ్రింక్ ..మొ॥వి ధరల్ని తయారు చేసేవారు నిర్ణయిస్తారు.

కానీ,

రైతులు కష్టపడి వ్యవసాయం చేసి పండించిన పంటలకు ప్రభుత్వాలు ఎంఎస్‌పి పేరుతో ధరలు నిర్ణయిస్తున్నాయి. కూరగాయలు,ఆకుకూరలు మొ॥వాటికి వ్యాపారులు ధరలు నిర్ణయిస్తున్నారు.

**15.** మార్కెట్ కమిటీలు రద్దు చేసి రైతుకమిటీలకు అన్ని మార్కెట్ల మీద పూర్తి హక్కులు,అధికారాలు కల్పించాలి. మార్కెట్లను వ్యాపారులకు కేటాయించవద్దు. అన్ని మార్కెట్లను కేవలం రైతులకే కేటాయించాలి. దళారీ వ్యవస్థను 100% నిర్మూలించాలి.

**16.** రైతులు పండించిన కూరగాయలు.ఆకుకూరలు, పండ్లు,పూలు అన్నిరకాల పంటల్ని దళారుల,వ్యాపారుల మీద ఆధారపడకుండా నేరుగా ప్రజలకు అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలి. అంతేగాక రైతుల పంటల్ని ఇతరులు ఎవరూ కూడా ఎక్కడా కూడా అమ్మకుండా చట్టం చెయ్యాలి. చర్యలు ఈసుకోవాలి.

ఈవిధంగా చేసినప్పుడే (ప్రభుత్వ, ప్రైవేటు) హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలు, హోటల్స్, కర్రీ పాయింట్స్, క్యాంటీన్స్ మరియు ప్రజలందరూ నేరుగా మార్కెట్లలోని రైతుల వద్దకు వచ్చి కూరగాయలు,ఆకుకురలు,బియ్యం, పప్పుదినుసులు, మక్కకంకులు, పల్లికాయలు, కంది కాయలు, పప్పుదినుసులు, పండ్లు, పూలు మొ॥వి నేరుగా కొనుక్కుంటారు.

**17.** మార్కెట్లకు టైమింగ్ నిర్ణయించాలి.

సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు మార్కెట్లను తెరిచి ఉంచేలా చర్యలు తీసుకోవాలి. రైతులు రాత్రి 11 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చేనుల్లో పని చేసుకుంటారు.టైమింగ్ వల్ల రైతులకు ఇబ్బందులుండవు

**18.** ఒక ప్రాంతంలో రైతులు పండించిన పంటలు ఆ ప్రాంతంలోని ప్రజలకు సరిపోతే గనుక, ఇతర ప్రాంతంల నుండి పెద్దఎత్తున కూరగాయలు,ఆకుకూరలు మొ॥వి దిగుబడి గాకుండా చట్టం చెయ్యాలి. చర్యలు తీసుకోవాలి. అడ్తి (కమీషన్ ఏజెంట్) వ్యవస్థను రద్దు చేస్తే.. ఇతర రాష్ట్రంల నుండి, దూర ప్రాంతాల నుండి కూగరాయలు,ఆకుకూరలు మొ॥వి సరఫరా కావు. లేదంటే..

**ఉదా:** కరీంనగర్ కు ఇతర రాష్ట్రంల నుండి, దూర ప్రాంతాల నుండి కూగరాయలు, ఆకుకూరలు మొ॥వి సరఫరా అయితే.. కరీంనగర్ లోకల్ (స్థానిక) రైతుల కూరగాయలు,ఆకుకూరలు మొ॥ అమ్ముడుపోవు. అతి కష్టం మీద అమ్మినా తక్కువ ధరకు,నష్టానికి అమ్ముకోవాల్సి వస్తుది. అంతేగాక కూరగాయలు,ఆకు కూరలు మొ॥వి పండించే రైతుల సంఖ్య రోజురోజుకీ గణనీయంగా తగ్గుతుంది.

కావునా లోకల్ రైతుల అభివృద్ధి, సంక్షేమం దృష్టిలో పెట్టుకుని వెంటనే అడ్తి (కమీషన్ ఏజెంట్) వ్యవస్థను రద్దు చెయ్యాలి.

**19.** మున్సిపల్,కార్పోరేషన్ వాళ్లు తమ ఇష్టానుసారంగా మార్కెట్లు నిర్మాణం చెయ్యకుండా ప్రభుత్వం వెంటనే చట్టం చెయ్యాలి. లేదా చర్యలు తీసుకోవాలి.

కొత్త మున్సిపల్,కార్పోరేషన్ చట్టంలో మార్కెట్ల నిర్మాణం అనే అంశం గనుక ఉంటే చట్టం నుండి తొలగించాలి.

మరియు అన్ని మార్కెట్లను వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ పరిధిలోనికి తీసుకువచ్చి రైతులకు కేటాయించాలి.

మున్సిపల్,కార్పోరేషన్‌వాళ్లు తమ ఇష్టానుసారంగా మార్కెట్లు నిర్మించి బేరగాళ్లకు, మాల్‌బేరగాళ్లకు, వ్యాపారులకు మొ॥గువారికి మార్కెట్లను కేటాయించడం వలన రైతులు తాము పండించిన ఆకుకూరలను, కూరగాయలను, పంటలను నష్టానికి, తక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

**20.** విద్యుత్ ఉద్యోగులకు, సింగరేణి కార్మికులకు మొ॥గు వారికి భీమా రూ॥ కోటి పైన ఉంది.
ఈ ప్రపంచంలో రైతులు అందరికంటే గొప్పవాళ్లు.
రైతుభీమాను 2 కోట్లకు పెంచాలి.

**21.** ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల పేరు మార్చాలి. ఇంటిగ్రేటెడ్ అనేచోట తప్పనిసరిగా రైతు అనే పదం చేర్చాలి.
ఇంటిగ్రేటెడ్ అనే పదం రైతు కంటే గొప్ప పదమా?

**22.** రైతులకు 5 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. రైతులు అప్పులపాలు గాకుండా ఉంటారు. ఆత్మహత్యలు ఆగిపోయే అవకాశం ఉంటుంది!

**23.** గ్రామ,వార్డు,డివిజన్‌లలో రైతులకు తగినన్ని మార్కెట్లను నిర్మించాలి. రైతుకమిటీలకు (రైతు సంఘాలకు) ప్రతీమార్కెట్‌లో ఆఫీసును కేటాయించాలి.

**24.** రైతులు సమావేశం కావడానికి ప్రతీ మార్కెట్‌లో హాల్స్ నిర్మించాలి. రైతులు తమ సమస్యల గురించి చర్చించడానికి అవకాశం ఉంటుంది.

**25.** గ్రామ,వార్డు,డివిజన్‌లలో రైతులకు తగినన్ని మార్కెట్లు నిర్మించి, కేవలం రైతులకే కేటాయించాలి. రైతులు మ పంటల్ని దళారుల,వ్యాపారుల మీద ఆధారపడకుండా నేరుగా ప్రజలకు అమ్ముకుంటారు.

**(ఎ)** మార్కెట్లలో కేవలం ఆకుకూరలు,కూరగాయలే గాకుండా బియ్యం అమ్ముకునే అవకాశం కల్పించాలి. అప్పుడు రైతులు తమ దొడ్డుబియ్యం, సన్నబియ్యంను నేరుగా ప్రజలకు అమ్ముకుంటారు.

రైతులు ఎంత ఎక్కువగా తమ బియ్యంను నేరుగా ప్రజలకు అమ్ముకుంటే.. ప్రభుత్వంకు పరోక్షంగా వడ్లు కొనాల్సిన అవసరం అంతగా తప్పుతుంది.

(బి) మార్కెట్లలో పండ్లు,కాయలు (ఫ్రూట్స్) అమ్ముకునే అవకాశం రైతులకు కల్పించాలి.

అప్పుడు రైతులు తమ పండ్లు,కాయలను నేరుగా ప్రజలకు అమ్ముకుంటారు. (దళారీలతో అవసరం లేకుండా) ఇలాంటి పరిస్థితిని,సౌకర్యాలు,సదుపాయాలు మొ॥వి ప్రభుత్వం కల్పించినప్పుడు రైతులు జామ,బత్తాయి, నిమ్మ,మామిడి,నారింజ,సంత్ర,అల్లనేరేడు,డ్రాగన్,ఫైనాపిల్,అల్‌బుకార్,దానిమ్మ,ద్రాక్ష,అంగూర్,కివీ,సీతాఫలాలు, బొప్పాయి,పుచ్చకాయలు,తర్బూజ,రేగుపండ్లు మొ॥గు అన్నిరకాల పండ్ల తోటలను సాగు చేసే అవకాశముంది. రైతులు ఎంత ఎక్కువగా పండ్ల తోటలు సాగుచేస్తే .. పరోక్షంగా వరి సాగు అంతగా తగ్గుతుంది.

(సి)మార్కెట్లలో పువ్వులు(ఫ్లవర్స్) అమ్ముకునే అవకాశం రైతులకు కల్పించాలి.

అప్పుడు రైతులు తమ పువ్వులను (ఫ్లవర్స్) ను నేరుగా ప్రజలకు అమ్ముకుంటారు.(దళారీలతో అవసరం లేదు) ఇలాంటి పరిస్థితిని ప్రభుత్వం కల్పించినప్పుడు ఎంత ఎక్కువగా పూల తోటలు సాగుచేస్తే .. పరోక్షంగా వరి సాగు అంతగా తగ్గుతుంది.

(డి) మార్కెట్లలో మక్కకంకులు అమ్ముకునే అవకాశం రైతులకు కల్పించాలి.

రైతులు తమ మక్క కంకులను నేరుగా ప్రజలకు అమ్ముకుంటారు. (దళారీలతో అవసరం లేకుండా)

రైతులు ఎంత ఎక్కువగా మక్కజొన్న సాగుచేస్తే .. పరోక్షంగా వరి సాగు అంతగా తగ్గుతుంది.

(ఇ) మార్కెట్లలో పల్లికాయలును అమ్ముకునే అవకాశం రైతులకు కల్పించాలి.

రైతులు తమ పల్లికాయలను నేరుగా ప్రజలకు అమ్ముకుంటారు. (దళారీలతో అవసరం లేకుండా)

రైతులు ఎంత ఎక్కువగా పల్లి (వేరుశనగ) సాగుచేస్తే .. పరోక్షంగా వరి సాగు అంతగా తగ్గుతుంది.

(ఎఫ్)మార్కెట్లలో కందికాయలను అమ్ముకునే అవకాశం రైతులకు కల్పించాలి.

రైతులు తమ కందికాయలను నేరుగా ప్రజలకు అమ్ముకుంటారు. (దళారీలతో అవసరం లేకుండా)

రైతులు ఎంత ఎక్కువగా కంది చేనులు సాగుచేస్తే .. పరోక్షంగా వరి సాగు అంతగా తగ్గుతుంది.

(జి) మార్కెట్లలో శనగలను అమ్ముకునే అవకాశం
రైతులకు కల్పించాలి.
రైతులు తమ శనగలను నేరుగా ప్రజలకు
అమ్ముకుంటారు. (దళారీలతో అవసరం లేకుండా)
రైతులు ఎంత ఎక్కువగా శనగ చేనులు సాగుచేస్తే ..
పరోక్షంగా వరి సాగు అంతగా తగ్గుతుంది.

(ఎచ్) మార్కెట్లలో పెసళ్లను అమ్ముకునే అవకాశం
రైతులకు కల్పించాలి.
రైతులు తమ పెసరలను నేరుగా ప్రజలకు
అమ్ముకుంటారు. (దళారీలతో అవసరం లేకుండా)
రైతులు ఎంత ఎక్కువగా పెసర చేనులు సాగుచేస్తే ..
పరోక్షంగా వరి సాగు అంతగా తగ్గుతుంది.

(ఐ) మార్కెట్లలో మినుములను అమ్ముకునే అవకాశం
రైతులకు కల్పించాలి.
రైతులు తమ మినుములను నేరుగా ప్రజలకు
అమ్ముకుంటారు. (దళారీలతో అవసరం లేకుండా)
రైతులు ఎంత ఎక్కువగా మినుము చేనులు సాగుచేస్తే ..
పరోక్షంగా వరి సాగు అంతగా తగ్గుతుంది.

(జె) మార్కెట్లలో పాలు,పెరుగు,పాలపదార్థములను
అమ్ముకునే అవకాశం రైతులకు కల్పించాలి.

**26.** రైతుల పంటల్ని మార్కెట్లకు సరఫరా చెయ్యడానికి ఆటోలు,వ్యాన్లు,వాహనాలు మొ॥వి రైతులకు ఉచితంగా అందించాలి.

రైతులకు ట్రాక్టర్లు, రోటోవేటర్లు,పవర్‌వీడర్లు,గడ్డికట్లల యంత్రాలు,టిల్లర్లు,బ్రష్‌కట్టర్లు,టార్పాలిన్ కవర్లు,పనిముట్లు,పరికరాలు,యంత్రాలు మొ॥వి ఉచితంగా ఇవ్వాలి. ట్రాక్టర్ల విషయానికి వస్తే.. కేవలం ఒక కుటుంబానికి ఒక ట్రాక్టర్ గాకుండా.. 5-10 కుటుంబాలకు లేదా 20-40 ఎకరాలకు ఒక ట్రాక్టర్ ఉచితంగా ఇవ్వాలి.

**27.** ఆకుకూరలు,కూరగాయల కిలో కనీస ధరలు రూ.40 కంటే ఎక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

**28.** క్రొత్తగా వ్యవసాయ బావులు తవ్వుకునే రైతులకు 50% సబ్సిడీ ఇవ్వాలి.

**29.** వ్యవసాయ భూముల్లో బోర్లు తవ్వుకునే రైతులకు 50% సబ్సిడీ ఇవ్వాలి.

**30.** వ్యవసాయ భూముల్లో క్రొత్త కరెంట్ కనెక్షన్ ధర రూ॥ 1000 లోపు ఉండేలా చర్యలు తీసుకోవాలి.

**31.** వ్యవసాయ బావుల్లో పూటిక తీతకు 100% ఖర్చును ప్రభుత్వమే భరించాలి.

**32.** వ్యవసాయ భూములకు వీలైనంత వరకు కాల్వల ద్వారా నీరు అందించాలి. (అవకాశం ఉన్నచోట)

**33.** వ్యవసాయ భూముల్లో పశువుల షెడ్లు నిర్మించే రైతులకు 100% సబ్సిడీ ఇవ్వాలి.

**34.** వ్యవసాయ బావులకు 100% ఉచిత కరెంట్ ఇవ్వాలి. 30 రూ॥ సర్వీస్‌ఛార్జీ రద్దు చెయ్యాలి.

**35.** వ్యవసాయబావులకు నాణ్యమైన విద్యుత్ (కరెంట్) సరఫరా చెయ్యాలి. లోవోల్టేజి,హైవోల్టేజి సమస్యలు లేకుండా చూడాలి. కరెంట్ మోటార్లు కాలిపోతే రైతులు చాలా ఇబ్బంది పడతారు. పంటలు ఎండి పోయి నష్టపోతారు. అంతేగాక, రిపేరు చెయ్యడం, ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు (రవాణా) వేలల్లో ఖర్చు అవుద్ది.

**36.** పిఎం కిసాన్ ప్రతీరైతుకు రూ॥ 6000 ఇస్తున్నారు ఈ రూ॥ 6000 వల్ల రైతులు ఎలా అభివృద్ధి చెందుతారో కేంద్ర ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించాలి! పిఎం కిసాన్ ను ప్రతీరైతుకు ఒక సంవత్సరానికి కనీసం రూ॥ 25,000 ఇవ్వాలి.

**37.** యూరియా,ఎరువుల యాప్‌ను రద్దు చెయ్యాలి. ఎరువుల్ని నేరుగా షాపుల నుండి కొనే అవకాశంను రైతులకు కల్పించాలి.

**38.** రేషన్‌కార్డులను పున:పరిశీలించాలి. కార్డును రద్దు చెయ్యకున్నా, ఉచిత బియ్యం ఇవ్వడం ఆపేయ్యాలి. ఇలా చేస్తేనే వరి పండించే రైతుల బియ్యంను నేరుగా మార్కెట్ల కు వెళ్లి ప్రజలు కొనే అవకాశం ఉంటుంది.

**39.** బంగారం అనేది తినేది కాదు. తాగేది కాదు.

అలంకారానికి తప్ప ఎందుకు పనికిరాదు. ఒక తులం బంగారం 1,50,000 రూ॥లు ఖర్చు చేసి కొనే బదులు 50 రూ॥ కిలో లెక్కన పండ్లు (ఫ్రూట్స్) కొంటే గనక 3000 (మూడువేల కిలోల) పండ్లు కొనుక్కోవచ్చు. రోజుకు ఒక కిలో లెక్కన తిన్నా గాని, ఒక కుటుంబం 10 సంవత్సరాలు పండ్లు కొనుక్కుని తినవచ్చును. ఎంత ఆరోగ్యంగా ఉంటారో ప్రజలు ఆలోచించాలి! అ విషయమై ప్రభుత్వం విస్తృత ప్రచారం చెయ్యాలి.

ఈ విధంగా ప్రతీ కుటుంబం ఒక పూట పండ్లు తినడం అలవాటు చేసుకుంటే లక్షల ఎకరాల్లో పండ్ల తోటల్ని సాగుచెయ్యాల్సిన అవసరం రైతులకు ఏర్పడుద్ది.

**40.** ప్రజలచేత మద్యం అలవాటును క్రమక్రమంగా పూర్తిగా తగ్గించాలి. పండ్లు తినడం వల్ల కలిగే లాభాల గురించి ప్రభుత్వం విస్తృత ప్రచారం చెయ్యాలి.

**41.** ప్రజలచేత మద్యం అలవాటును క్రమక్రమంగా పూర్తిగా తగ్గించాలి. కొబ్బరిబొండాలు తాగడం వలన కలిగే ఆరోగ్యలాభాల గురించి ప్రభుత్వం భారీస్థాయిలో ప్రచారం చెయ్యాలి. పరోక్షంగా లక్షల ఎకరాల్లో కొబ్బరి తోటలు పెట్టాల్సిన (సాగు చెయ్యాల్సిన) అవసరం రైతులకు ఏర్పడుతుంది.

**42.** కల్తీ పాలు అరికట్టాలి. ప్రతీ 5 కుటుంబాలకు ఒకబర్రె లేదా ఒక ఆవు లేదా ఒక గేదె మొ॥వి ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆరోగ్యభద్రత పట్ల (ఆరోగ్యాన్ని కాపాడటానికి) చర్యలు తీసుకోవాలి.

**43.** దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు. పల్లెటూర్ల నుండి పట్టణాలకు,నగరాలకు వలసలను పూర్తిగా ఆపేయ్యాలి. బ్రతుకుదెరువు కోసం పల్లెను వదిలి వెళ్లడం వలన పల్లెటూర్లలో జనాభా తగ్గిపోతున్నది. కావునా పల్లెటూర్లలో చిన్న, మధ్యతరహా, భారీ పరిశ్రమలు, ఇండస్ట్రీలు, ఫ్యాక్టరీలు, కంపెనీలు మొ॥వి నెలకొల్పాలి. అప్పుడు పల్లెల నుండి వలసలు తగ్గి పట్టణాలు,నగరాల నుండి ఉద్యోగం, ఉపాధి,బ్రతుకుదెరువు కోసం పల్లెటూర్లకు వలసలు పెరుగుతాయి. ప్రభుత్వం ఈవిధంగా చర్యలు చేపట్టాలి.

**44.** రైతులు తాము పండించిన అన్నిరకాల పంటల్ని దళారీలు,వ్యాపారుల మీద ఆధారపడకుండా నేరుగా ప్రజలకు అమ్ముకోవడానికి తగినన్ని మార్కెట్లు నిర్మించి, వాటిని కేవలం రైతులకే కేటాయించి, మార్కెట్లలో కుక్కల,పశువుల,మేకల,గొర్రెల,గొడ్ల మొ॥వాటి బెడద లేకుండా చర్యలు తీసుకోవాలి.
మార్కెట్లను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**45.** చిన్న,సన్నకారు రైతులు తమ వ్యవసాయభూమిలో ఇల్లు నిర్మించుకుంటే ఉచిత అనుమతి ఇవ్వాలి.
ఉచిత కరెంట్ ఇవ్వాలి. నాలా పర్మిషన్ అవసరం లేకుండా చర్యలు తీసుకోవాలి. 5 లక్షల వరకు ఆర్ధిక సహాయం అందించాలి. స్వంత ఇండ్లు లేని చిన్న,సన్న కారు రైతులకు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించాలి.

**46.** మునగాకు తోటలు సాగుచేసే రైతులకు మనగ కాయలు కేవలం 4 నెలలే కాస్తాయి! కాయలు అమ్మితే తక్కువ లాభం వస్తది. మునగాకుపొడి అమ్మితే ఎక్కువ లాభం. 365 రోజులు అమ్మవచ్చును. మునగ ఆకును డ్రైచేసే డ్రైయర్‌యంత్రాలు ప్రభుత్వం అందించాలి.

**47.** లోకల్ కోళ్లఫారంలకు ఇతర రాష్ట్రంల నుండి, ఇతర దేశాల నుండి మక్కలు మొ॥వి సరఫరా గాకుండా చర్యలు తీసుకోవాలి. లోకల్ రైతుల నుండే రైతుకమిటీలు (రైతుసంఘాలు) నిర్ణయించిన ధరకే సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలి.

తక్కువ ధరకే ఇతర రాష్ట్రంల నుండి, ఇతర దేశాల నుండి లోకల్ కోళ్లఫారంలకు మక్కలు మొ॥వి సరఫరా అయితే స్థానిక రైతుల మక్కలు అమ్ముడుపోవు. అంతేగాక తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోవాల్సి వస్తది. మక్క పంటను పండించడం మానేసే అవకాశముంది. అందరు రైతులు లక్షల ఎకరాల్లో వరి పంటను పండిస్తే ప్రభుత్వానికి కొనడం ఇబ్బంది అవుద్ది!

పల్లికాయలు మొ॥వి కూడా ఇతర రాష్ట్రంల నుండి దూర ప్రాంతాల నుండి దిగుబడి గాకుండా చర్యలు తీసుకున్నప్పుడే స్థానిక రైతులు ఎక్కువ మంది పల్లి కాయలు పండించే అవకాశం ఉంటుంది.

స్థానిక రైతులు మక్క,పల్లి,పత్తి,కంది,పెసర,మినుములు,పప్పుదినుసులు మొ॥వి ఎంత ఎక్కువగా పండిస్తే.. పరోక్షంగా వరి పంట పండించడం తగ్గిపోతుంది.

**48.** రైతుల పంటల్ని ప్రజలు కొనేటప్పుడు బేరం ఆడకుండా చట్టం చెయ్యాలి. చర్యలు చేపట్టాలి.
సిగరెట్,బీడీ,మద్యం,కూల్‌డ్రింక్స్,బంగారం మొ॥వి కొనేటప్పుడు బేరం ఆడరు.
కానీ, రైతుల పంటల్ని కొనేటప్పుడే బేరం ఆడతారు. పైగా ఇదేమైనా బంగారమా అంటూ వ్యంగంగా మాట్లాడుతారు. బంగారం తినేది కాదు తాగేది కాదు. ఒక కుటుంబం ఒక తులం బంగారం కొనడం మానేస్తే 10 సంవత్సరాలు కూరగాయలు కొనుక్కోవచ్చు.

**49.** రైతుల పంటల్ని ప్రజలు కొనేటప్పుడు అడ్డగోలుగా కొసరు ఆడగకుండా చట్టం చెయ్యాలి.చర్యలు చేపట్టాలి.
సిగరెట్,బీడీ,మద్యం,కూల్‌డ్రింక్స్,బంగారం మొ॥వి కొనేటప్పుడు కొసరు ఆడగరు.
కానీ, రైతుల పంటల్ని కొనేటప్పుడే కొసరు అడుగుతారు. పైగా బంగారం జోకినట్టే జోకుతున్నావు అంటూ వ్యంగంగా మాట్లాడుతారు. బంగారం తినేది కాదు. తాగేది కాదు. 10 సంవత్సరాలు రైతుల వద్ద కొసిరినా గాని, కనీసం ఒక తులం బంగారం కొనేంత డబ్బులు ఆదా అవుతాయో, కాదో అనుమానమే!

**50.** వ్యవసాయం చేసే యువకులకు పెండ్లి కావడం కష్టతరంగా మారింది. ఒక రైతు తన కూతురిని మరొక యువ రైతుకు ఇచ్చి వివాహం (పెండ్లి) చెయ్య డానికి ఇష్టపడటం లేదు. ఎందుకనగా.... వ్యవసాయంలో కష్టం ఎక్కువ. లాభం తక్కువ.

**రైతు పెండ్లి** పేరుతో పథకాన్ని ప్రారంభించాలి. వ్యవసాయం చేసే రైతులను వివాహం (పెండ్లి) చేసుకునే యువతులకు 10 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించాలి.

**షరతు:** 5 ఎకరాల్లోపు భూమి ఉన్న చిన్న,సన్నకారు రైతులకు మాత్రమే ఇలాంటి పథకం పెట్టాలి.

**51.** గ్రామ,వార్డు,డివిజన్ స్థాయిల్లో రైతులకు తగినన్ని మార్కెట్లు నిర్మించి, అన్నిమార్కెట్లను కేవలం రైతులకే కేటాయించడం వల్ల అడ్తి (కమీషన్ ఏజెంట్ల) మరియు దళారీ వ్యవస్థ నిర్మూలన జరుగుద్ది.ఇతర రాష్ట్రంల నుండి దూరప్రాంతాల నుండి దిగుబడి ఆగిపోద్ది.స్థానిక రైతులు అన్నిరకాల పంటలు పండించి నేరుగా ప్రజలకు అమ్ము తారు. ప్రభుత్వానికి కొనాల్సిన పని ఉండదు. ఎఇఓ,ఫీల్డ్అసిస్టెంట్,హార్టికల్చర్ మొ॥గువారితో అవస రం ఉండదు. పంటల నమోదు అవసరం ఉండదు.

**52.** తెలంగాణ వ్యాప్తంగా నిర్మించిన రైతు వేదికల న్నింటిని రైతుబజార్ (మార్కెట్లు) గా మార్చాలి.

**53.** ప్రకృతి వైపరీత్యాలు,విపత్తులు,అతివృష్టి,అనావృష్టి, వడగండ్లు,అకాలవర్షాలు మొ॥వాటి నుండి నష్టపోయే రైతులను ఆదుకోవడానికి10 వేల కోట్లతో **రైతునిధి** ని ఏర్పాటు చెయ్యాలి.

**54.** కేవలం వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే రైతుకార్డులు ఇవ్వాలి. ప్రభుత్వ పథకాలు,రాయితీలు, సంక్షేమఫలాలు అందించాలి. ఇతర రంగాల్లో స్థిరపడి డబ్బులు ఎక్కువగా ఉండి వ్యవసాయం చెయ్యని వారికి వ్యవసాయభూములు ఉన్నప్పటికీ రైతు కార్డులు ఇవ్వద్దు. అలాంటివారిని రైతులుగా గుర్తించవద్దు.అలాంటి వారికి ప్రభుత్వ పథకాలు,రాయితీలు,సంక్షేమఫలాలు ఇవ్వద్దు.

**55.** వ్యవసాయంకు సంబంధం లేని వ్యక్తులు,రైతులు కానివారు వ్యవసాయభూమిని కొన్నట్లయితే వారికి రిజిస్ట్రేషన్ ఛార్జీలు 100 రెట్లు అధికంగా విధించాలి.
**ఉదా:**ఒక వ్యవసాయభూమి రైతు కొనుక్కుంటే ఒక లక్ష రూపాయలు రిజిస్ట్రేషన్ ఫీజు ఉంటే, ఇతరులు వ్యవసాయంకు సంబంధంలేనివారు బాగా డబ్బులు ఎక్కువ ఉండి కొనుక్కుంటే 1 కోటిరూపాయల ఫీజు విధించాలి.

**56.** వ్యవసాయభూములకు సంబంధించి రహదారి గొడవలు లేకుండా చెయ్యాలి.
అవసరమైన చోట రహదారుల నిర్మాణం చేపట్టాలి.
వ్యవసాయంకు సంబంధంలేని వ్యవసాయం చెయ్యని వాళ్లు బాగా డబ్బున్నోళ్లు రహదారుల ప్రక్కన భూములు కొనుక్కుని లోపలికి భూములు ఉన్న రైతులను తమ భూములల్లోనుండి వెళ్లకుండా తమవ్యవసాయభూముల్లో కంచెలు,గోడలు మొ॥వి నిర్మించకుండా కఠిన చర్యలు (చట్టంచెయ్యాలి)తీసుకోవాలి. ఇప్పటికే కంచెలు,గోడలు మొ॥వి నిర్మించినట్లయితే ప్రభుత్వమే కూల్చివెయ్యాలి.
అందరి రైతుల భూములు రోడ్డుప్రక్కనే ఉండవు కదా!
భూమి హద్దు వివాదాలు లేకుండా వ్యవసాయభూము లన్నింటిని సర్వే నెంబర్ల వారీగా హద్దులు కేటాయించాలి.
సరిహద్దు రాళ్లు (కనీలు) పాతాలి.
సరిహద్దు రాళ్లు (కనీలు) తొలగించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
తప్పుడు కొలతలు కొలిచే అధికారులను (సర్వేయర్, డిప్యూటీఇన్స్పెక్టర్,ఇన్స్పెక్టర్,అసిస్టెంట్ డైరెక్టర్ లను మరియు కమీషనర్ వరకు) విధుల్లోంచి తొలగించాలి.

**57.** క్రొత్త భూగరిష్టపరిమితి చట్టం తీసుకురావాలి. ఒక వ్యక్తి పేరుమీద 5 ఎకరాల వ్యవసాయభూమి, ఒక కుటుంబంకు గరిష్టంగా 10 ఎకరాల వ్యవసాయ భూమి కంటే ఎక్కువగా ఉండకుండా చట్టం చెయ్యాలి. ఒక వ్యక్తికి 100 ఎకరాలు ఉండి,మరొక వ్యక్తికి కనీసం ఒక గుంట భూమి కూడా లేకపోతే ఇదేం వ్యవస్థ? ఇదెక్కడి న్యాయం? భూమిని మనుషులు సృష్టించలేదు.

**58.** అసైన్డ్ భూములన్నింటిమీద పున:పరిశీలన చేసి అన్యాక్రాంతమైనవాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని వ్యవసాయానికి ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలి. అసైన్డ్ భూములు ఎప్పటికీ కూడా బాగా డబ్బున్నవారి చేతుల్లోకి వెళ్లకుండా కఠిన చట్టాలు చెయ్యాలి.

**59.** **ల్యాండ్‌బ్యాంక్** ఏర్పాటుచేసి భూసేకరణ చెయ్యాలి.
ప్రజలు తమ భూముల్ని నేరుగా ప్రభుత్వానికి అమ్ముకునేవిధంగా చర్యలు చేపట్టాలి. ప్రభుత్వం సేక రించిన వ్యవసాయ భూముల్ని వ్యవసాయం చెయ్యాలి అనుకునేవారికి కౌలుకు (లీజుకు) ఇవ్వాలి.

**60.** కంపెనీలు,ఇండస్ట్రీలు,ఫ్యాక్టరీలు,పరిశ్రమలు మొ॥ గువాటికి అవసరమున్న మేరకే (వ్యవసాయ)భూముల్ని కేటాయించాలి. అవసరానికి మించి కేటాయించవద్దు.

**61.** స్మార్ట్ & మోడల్ విలేజెస్ (గ్రామాలు) నిర్మించాలి.
జనాభా అనేది రోజురోజుకి పెరుగుతున్నది.
కానీ, భూమి పెరగదు కదా!
ఈవిధంగా చెయ్యడం వలన ప్రతీగ్రామంలో ఇంకా ఎక్కువ భూమిని వ్యవసాయానికి ఉపయోగించవచ్చును.
ఆహార అవసరాలు పెరుగుతాయి. నివాస,వ్యాపార అవసరాలకి భూమి అవసరం ఎక్కువవుతుంది.
రోజురోజుకి వ్యవసాయభూమి తగ్గే అవకాశం ఉంది!

**62.** రైతులకు ఎరువులు,విత్తనాలు,మందుల కొరత లేకుండా చెయ్యాలి. నాణ్యమైన విత్తనాలు సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలి. కల్తీని 100% అరికట్టాలి.

**63.** ప్రతీ గ్రామంలో గోశాలలు ఏర్పాటు చెయ్యాలి.

**64.** యాభై (50) సంవత్సరాల వయసు నిండిన రైతులకు నెలకు 5 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలి.

**65.** పొలాల్లో,చేనుల్లో వరికొయ్యలు,పంటకొయ్యల్ని కాల్చడం వలన కలిగే నష్టం గురించి రైతులకు అవగాహన సదస్సు లు నిర్వహించాలి.

**66.** రైతుసహాయనిధి ని ఏర్పాటుచెయ్యాలి. రైతులు ఆర్థిక ఇబ్బందులకు గురైనప్పుడు ఉపయోగపడుద్ది.

**67.** రైతులు తమ పంటల్ని దళారులకు,వ్యాపారులకు అమ్ముకోవడం వలన కలిగే నష్టం గురించి ప్రతీ గ్రామంలో రైతు అవగాహన సదస్సు లు నిర్వహించాలి.

**68.** రైతులు తమ పంటల్ని దళారుల,వ్యాపారుల మీద ఆధారపడకుండా నేరుగా ప్రజలకు అమ్ముకోవడం వలన కలిగే లాభం గురించి ప్రతీ గ్రామంలో రైతు అవగాహన సదస్సు లు నిర్వహించాలి. రైతుల్లో చైతన్యం తేవాలి.

**69.** ప్రభుత్వం మార్కెట్లను నిర్మించి వ్యాపారులకు కేటాయించడం వల్ల రైతులు తమ పంటల్ని దళారులకు, వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఈవిధమైన నిర్ణయాలు తీసుకోడం వల్ల రైతులు కష్టపడి పంటలు పండించి తమ పంటలను (కరగాయలు,ఆకుకూరలు మరియు వివిధ రకాల పంటలను) అడ్తి (కమీషన్ఏజెంట్లకు) వ్యాపారులకు,హోల్‌సేల్‌వ్యాపారులకు,వీధివ్యాపారులకు, గల్లీ వ్యాపారులకు, రిటైల్‌వ్యాపారులకు,చిల్లరవర్తకులకు, బేరగాళ్లకు,మాల్ బేరగాళ్లకు మొ॥గువారికి అమ్ముకుని నష్టపోతున్నారు. ఇప్పటికైనా దళారీవ్యవస్థను 100% నిర్మూలించి రైతులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలి.

ప్రభుత్వం మార్కెట్లను నిర్మించి రైతులకు కేటాయించ కుండా వ్యాపారులకు కేటాయించడం వలన అడ్తి (కమీషన్‌ఏజెంట్లు) వ్యాపారులు, హోల్‌సేల్‌వ్యాపారులు, వీధి వ్యాపారులు, గల్లీ వ్యాపారులు, రిటైల్‌వ్యాపారులు, చిల్లర వర్తకులు,బేరగాళ్లు, మాల్ బేరగాళ్లు మొ॥గు వారు తయారయ్యారు. వీళ్లందరు రైతుల వద్ద కొని మంచి ధరకు అమ్ముకుని లాభపడుతున్నారు. కానీ, కష్టపడి వ్యవసాయం చేసి పంటల్ని పండించిన రైతులు మాత్రం అప్పుల్లోనే ఉంటున్నారు. అభివృద్ధి చెంట్లేదు. ఇది ముమ్మాటికీ పాలకుల (ప్రభుత్వం) తప్పే.

**70.** తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల్లో వరి పంట పండిస్తే సరిపోతుంది. కానీ, అవసరానికి మించి లక్షల ఎకరాల్లో వరి పంటను పండించడంతో రైతులకు లాభాలు రావడం లేదు. పంటమార్పిడి అనవార్యం. అకస్మాత్తుగా వరి పంటను వేయొద్దు. ఇతర పంటలు వేయండి అని చెబితే రైతులు వరి పంటను మాత్రమే పండిస్తారు. ఇతర పంటలు పండించాలనే ఆలోచన రైతుల్లో ఎప్పుడు ఏర్పడుతుందంటే ...
వరి పంట ఎన్ని లక్షల ఎకరాల్లో సాగు అవుతున్నదో

రైతులందరికీ అర్ధమయ్యేలా తెలపాలి. ఎన్ని లక్షల ఎకరాల్లో సాగు చేస్తే సరిపోతుందో తెలపాలి. వరిలో ఖర్చులు, లాభం,నష్టం గురించి వివరించాలి.
ఇతర పంటల్లో లాభం గురించి వివరించాలి.
రైతులు తమపంటల్ని నేరుగా ప్రజలకు అమ్ముకోడానికి తగినన్ని మార్కెట్లను నిర్మించి దళారీ వ్యవస్తను నిర్మూలించినప్పుడే రైతులు అన్నారకాల పంటల్ని పండిస్తారు. అంతేగాని, వరి పండించడం ఆపేయ్యండి అంటూ ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చెయ్యగానే రైతులు వరి పండించడం ఆపేయ్యరు. ఎందుకంటే ..రైతులు వరి పంటను పండించడానికి అలవాటు పడిపోయారు. రైతులు తెలంగాణలో సుమారు 70 లక్షల ఎకరాల్లో వరి పంటను పండిస్తున్నారంటే 70 లక్షల ఎకరాల్లో చెట్లు లేనట్లే కదా! (గట్లమీద, ఒడ్లమీద మినహా) అంతేగాక, వరదలు అనేవి కూడా 100% వర్షాకాలం లోనే వస్తాయి. లక్షల ఎకరాల్లోని వరి పొలంలో నీళ్లు ఉంటాయి. వర్షం కురిసి వర్షం నీళ్లు తోడయ్యేసరికి వరదలు సంభవించే అవకాశం ఉంటుంది! ప్రతీ గ్రామంలో రైతు అవగాహన సదస్సులు నిర్వహించాలి.

**71.** ప్రతీ పంట గురించి దుక్కి దున్నిన నుండి కోత కోసేవరకు మెళకువలు,జాగ్రత్తలు,సూచనలు,సలహాలు, ఎరువులు,మందుల వినియోగం గురించి ప్రభుత్వం తరుపున ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచెయ్యాలి. రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి.

**72.** రైతుకమిటీలు(రైతుసంఘాలు)నిర్ణయించిన మేరకు రైతు(వ్యవసాయ)కూలీల దినసరి కూలీధర నిర్ణయించాలి.

**73.** పండ్లతోటలను ఎక్కువగా సాగుచేసేలా ప్రోత్సాహకాలు,రాయితీలు,పథకాలు,సబ్సిడీలు మొ॥ అందించాలి.

**74.** పూలతోటలను ఎక్కువగా సాగుచేసేలా ప్రోత్సాహకాలు,రాయితీలు,పథకాలు,సబ్సిడీలు మొ॥ అందించాలి.

**75.** మద్యం త్రాగడం మాన్పించి పండ్లు ఎక్కువగా తినడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకు & ప్రజలకు గ్రామ,వార్డు,డివిజన్ స్థాయిలో అవగాహన సదస్సు లు నిర్వహించాలి.

ఒక్క ఫుల్‌బాటిల్ ధర సుమారు రూ॥ 1500.
పండ్ల ధర సుమారు ఒక కిలో రూ॥ 50
ఒక్క ఫుల్‌బాటిల్ ధరకు సుమారు 30 కిలోల పండ్లు కొనుక్కోవచ్చును. రోజు కిలో చొప్పున ఒక కుటుంబం నెల రోజుల పాటు తినొచ్చు.

ఈవిధంగా ప్రభుత్వం .. ప్రజల్లో చైతన్యం తీసుకువస్తే.. లక్షలఎకరాల్లో అన్నిరకాల పండ్ల తోటల్ని సాగు చెయ్యాల్సిన పరిస్థితి ఏర్పడుతుందిపరోక్షంగా వరి సాగు తగ్గుద్ది

**76.** పశువులు తినే గడ్డినిసాగు సాగుచేసేలా ప్రోత్సాహకాలు,రాయితీలు,పథకాలు,సబ్సిడీలు మొ॥ అందించాలి.

**77.** కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులను ఇవ్వాలి. స్వంత వ్యవసాయభూమి లేని వాళ్లు ఇతర రైతుల భూములను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తేనే కౌలురైతులుగా గుర్తించాలి. (స్వంతంగా వ్యవసాయ భూమి ఉండి ఇతర రైతుల భూమిని కౌలుకు తీసుకున్నవారిని కౌలురైతులుగా గుర్తించవద్దు.)
కౌలు రైతులకు పథకాలు,సబ్సిడీలు,రాయితీలు,ప్రోత్సాహకాలు మొ॥వి అందించాలి.

**78.** రైతు 9వ్యవసాయ)కూలీలను గుర్తించి గుర్తింపు కార్డులను ఇవ్వాలి. స్వంత వ్యవసాయభూమి లేని వాళ్లు ఇతర రైతుల భూముల్లో కూలీకి వెళ్లేవారినే రైతుకూలీలుగా గుర్తించాలి. (వ్యవసాయ భూమిని కలిగిఉన్న వారిని రైతుకూలీలుగా గుర్తించొద్దు) రైతుకూలీలలకు పథకాలు, సబ్సిడీలు,రాయితీలు,ప్రోత్సాహకాలు మొ॥ అందించాలి.

**79.** పంటల నిల్వల కోసం తగినన్ని గిడ్డంగులు & శీతల గిడ్డంగులు ఏర్పాటుచెయ్యాలి.

**80.** తగినన్ని రైస్‌మిల్లుల నిర్మించాలి.

**81.** తగినన్ని నూనె మిల్లుల నిర్మించాలి.

**82.** తగినన్ని కారంపొడి గిర్నీలు (మిల్లులు) నిర్మించాలి.

**83.** తగినన్ని అటుకుల మిల్లుల నిర్మించాలి.

**84.** తగినన్ని ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుచెయ్యాలి.

**85.** తగినన్ని పారాబాయిల్డ్ మిల్లులని నిర్మించాలి.

**86.** నాన్‌వెజ్ (మటన్,ఫిష్,చికెన్ మొ॥గు) మార్కెట్లను.. రైతుబజార్‌లకు దూరంగా నిర్మించాలి.

**87.** రైతులకు తగినన్ని అన్నిరకాల మార్కెట్లు నిర్మించినా కూడా రైతులు ఇబ్బందులు,కష్టాలు,సమస్యలు ఎదుర్కొంటే గనుక..రైతుల అన్నిరకాల పంటల్ని అనగా బియ్యం, కూరగాయలు,ఆకుకూరలు,పప్పుదినుసులు,మక్కకంకులు, పల్లికాయలు మొ॥వి రైతుల వద్దనుండి రైతుకమిటీలు లేదా రైతుసంఘాలు నిర్ణయించిన ధరకు కొని ప్రభుత్వం తరుపున మార్టులు,షాపులు, స్టోర్‌లు మొ॥వి ఏర్పాటు చేసి ప్రజలకు అందించాలి.

ఈ పుస్తకంలోని సమస్యలన్నింటిని ప్రభుత్వం పరిష్కరించినప్పుడే రైతులు రాజులు అవుతారు.

**88.** రైతుకుటుంబాలకు చెందిన విద్యార్థినీ,విద్యార్థుల ఉచితచదువు కోసం ప్రతీ గ్రామంలో ప్రభుత్వ స్కూల్స్ నిర్మించాలి. అవసరమైన చోట ప్రభుత్వ కాలేజీలు,విశ్వ విద్యాలయాలు, కంప్యూటర్ విద్యా సంస్థలు నెలకొల్పి 100% ఉచిత విద్యను అందించాలి.

**89.** రైతుకుటుంబాలకు ఉచిత వైద్యం అందించాలి. ప్రతీ గ్రామంలో ప్రభుత్వ దవాఖాన ను నిర్మించాలి. మందులు తక్కువ ధరకు అందించాలి.

**90.** రైతుకుటుంబాలకు చెందిన విద్యార్థినీ,విద్యార్థులకు తగినన్ని హాస్టల్స్ నిర్మించి ఉచిత వసతి కల్పించాలి.

**91.** రైతుకుటుంబాలకు చెందిన విద్యార్థినీ,విద్యార్థులకు తగినన్ని క్యాంటీన్స్ నిర్మించి ఉచితభోజనం అందించాలి.

**92.** రైతుకుటుంబాలకు చెందిన విద్యార్థినీ,విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించాలి.

**93.** రైతుకుటుంబాలకు చెందిన విద్యార్థినీ,విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి.

**94.** కొత్తగా ప్రైవేటు విద్యాసంస్థలకు అనుమతిని ఇవ్వొద్దు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటువిద్యాసంస్థలను ప్రభుత్వఆధీనంలోకి తీసుకోవాలి.

**95.** రైతుకుటుంబాలకు చెందిన విద్యార్థినీ,విద్యార్థులు ప్రభుత్వ స్కూల్స్, కాలేజీల్లో, విద్యాసంస్థల్లో చదివేవారికే ప్రభుత్వ ఉద్యోగాలు & ఆ రైతు కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు, రాయితీలు, సంక్షేమఫలాలు, ప్రోత్సాహకాలు మొ॥వి అందేలా కఠిన నిబంధనలు పెట్టాలి. రైతులకు ఆదాయం చాలా తక్కువ. ఈ తక్కువ ఆదాయంను విద్య,వైద్యం,ఇంటి అవసరాలకే ఖర్చు పెడితే ఇక అభివృద్ధి చెందేదెప్పుడు? కావునా,ప్రభుత్వాలు రైతుల అభివృద్ధి,సంక్షేమం కోసం కృషి చెయ్యాలి.

**రైతుల అభివృద్ధి,సంక్షేమంకై వ్యవసాయంకి సంబంధించి ఇందులో తెలపనివి కూడా రైతుల అన్నిరకాల సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు కృషి చెయ్యాలి.**

**96.** రైతులకు రాజకీయ పార్టీల్లో సభ్యత్వం ఇవ్వవద్దు. రైతులను రాజకీయపార్టీలవారీగా, రంగులు,జెండాలు, ఎజెండాల వారీగా విభజించి బలహీనుల్ని చెయ్యవద్దు.

**97.** ఏ రాజకీయపార్టీకి సంబంధంలేని వారితో గ్రామ, వార్డు, డివిజన్, పట్టణ, నగర అభివృద్ధి కమిటీలు ఏర్పాటుచేసి, బ్యాంకు అకౌంట్లు తెరిచి. నిధులు నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి జమ చెయ్యాలి.

**98.** పర్యవేక్షకులుగా సెక్రెటరీ లేదా స్పెషల్ ఆఫీసర్లను నియమించాలి ఈ విధంగా చర్యలు తీసుకోవడం వల్ల ప్రజలే పాలకులు అవుతారు. **ప్రజలు స్వయంపాలన చేసుకుంటూరు.** లంచం,అవినీతి,అక్రమాలుమొ॥వాటికి అవకాశమే ఉండదు. కేటాయించిన నిధులన్నింటిని ఖర్చు చెయ్యడం జరుగుతుంది.

పల్లెలు.పట్టణాలు,నగరాలు,వార్డులు,డివిజన్‌లు అభివృద్ధి చెందుతాయి. రైతులు & ప్రజలు అభివృద్ధి చెందుతారు.

పైవిధంగా చెయ్యడం వలన సర్పంచ్,వార్డుమెంబర్, కౌన్సిలర్,మున్సిపల్‌ఛైర్మన్,కార్పోరేటర్,మేయర్,ఎంపిటిసి, ఎంపిపి,జడ్‌పిటిసి,జడ్‌పిఛైర్మన్ మొ॥గువారితో...ఇంకా ఖశ్చితంగా చెప్పాలంటే ఎంఎల్‌ఎ,ఎంఎల్‌సి,రాష్ట్ర మంత్రులు,ముఖ్యమంత్రితో కూడా ప్రజలకు అవసరముండదు. అప్పుడు **రాజకీయపార్టీలతో, రాజకీయ నాయకులతో, రాజకీయాలతో... ప్రజలకు అవసరమే ఉండదు.**

**ఎన్నికలు నిర్వహించాల్సిన అవసరం ఉండదు.**

**రాజకీయం,రాజకీయపార్టీలు,రాజకీయనాయకుల అవసరం లేని స్వచ్ఛమైన పల్లెలు నిర్మించబడతాయి. పరోక్షంగా కులాల కుమ్ములాటల నిర్మూలన జరుగుద్ది**

# కరీంనగర్ జిల్లాను పైలెట్‌ప్రాజెక్టుగా తీసుకుని రైతుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి

**99.** కరీంనగర్ జిల్లాలోని ప్రతీ గ్రామంలో ఒక మార్కెట్,ప్రతీపట్టణంలో ఒక పెద్దమార్కెట్, ప్రతీవార్డులో ఒక మార్కెట్,కరీంనగర్ నగరంలో ఒక పెద్దమార్కెట్, ప్రతీ డివిజన్‌లో ఒక మార్కెట్‌ను నిర్మించాలి.

**100.** ఈ మార్కెట్లను అన్నింటిని కేవలం రైతులకే కేటాయించాలి. వ్యాపారులకు కేటాయించవద్దు. రైతులు తాము పండించిన పంటల్ని కూరగాయలు, ఆకుకూరలు,బియ్యం,పప్పుదినుసులు,పల్లికాయలు,మక్క కంకులు,కందికాయలు,పాలు,పెరుగు,పాలపదార్థములు, పండ్లు,కాయలు,పూలు మొ॥వి దళారులమీద,వ్యాపారుల మీద ఆధారపడకుండా నేరుగా ప్రజలకు అమ్ముకునే అవకాశంను రైతులకు కల్పించాలి.

**101.** రైతులు తమ భూముల్లో వరిని పండిస్తూ, మార్కెట్లలోకి వచ్చి కూరగాయలు,ఆకుకూరలు మొ॥వి కొని అమ్మినట్లయితే వారిని బేరగాళ్లుగా,వ్యాపారులుగా పరిగణించాలి. అలాంటి రైతులు వాళ్ల పొలాల వద్ద మాత్రమే రైతులు. మార్కెట్లలో వ్యాపారులే అవుతారు.

**102.** కరీంనగర్ నగరంలోని మున్సిపల్‌కార్పోరేషన్ వారు నిర్మించిన అన్ని మార్కెట్లను వ్యవసాయమార్కెటింగ్ శాఖ పరిధిలోకి తీసుకోవాలి.

**103.** కరీంనగర్ నగరంలోని మున్సిపల్‌కార్పోరేషన్ వారు ఇక మీదట మార్కెట్లను నిర్మించకుండా ప్రభుత్వం చట్టం చెయ్యాలి. వ్యవసాయమార్కెటింగ్‌శాఖ వారు మార్కెట్లు నిర్మించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

**104.** కరీంనగర్ నగరంలోని అన్నిమార్కెట్లను వెంటనే కేవలం రైతులకే కేటాయించాలి.

**105.** కరీంనగర్ నగరంలో నిర్మాణంలో ఉన్నటువంటి అన్ని మార్కెట్లను నిర్మాణం పూర్తి అయినవెంటనే కేవలం రైతులకే కేటాయించాలి.

**106.** కరీంనగర్ నగరంలోని అడ్తి (కమీషన్ ఏజెంట్ల) వ్యవస్థను ప్రభుత్వం వెంటనే రద్దు చెయ్యాలి. మహాత్మాగాంధీ హోల్‌సేల్ మార్కెట్‌ను రద్దు చెయ్యాలి.

**107.** జి.ఓ.ఆర్.టి.నం. **72**,A&C (MKTG-II) Dept, Dt 03-02-2020 ద్వారా కరీంనగర్ రైతుబజార్ వీక్లీమార్కెట్‌ను ఇంటిగ్రేటెడ్ (సమీకృత) మార్కెట్‌గా మార్చారు. **జి.ఓ నం.72 ను వెంటనే రద్దు చేసి రైతు బజార్‌గా మార్చి కేవలం రైతులకే కేటాయించాలి.**

**108.** కరీంనగర్ నగరంలోని మార్కెట్లలో కుక్కల, మేకల,గొర్రెల,గొడ్ల,పశువుల మొ॥గు వాటి బెడద లేకుండా చర్యలు తీసుకోవాలి. మరియు మార్కెట్లను పరిశుభ్రంగా ఉంచాలి.

**109.** రైతు కమిటీలకు (రైతుసంఘాలకు) మార్కెట్లలో ఆఫీసు సౌకర్యం కల్పించాలి.

**110.** రైతు కమిటీలకు (రైతుసంఘాలకు) రైతులతో సమస్యల పరిష్కారం కోసం సమావేశమై చర్చించడానికి మార్కెట్లలో స్థలం, బిల్డింగ్, షెడ్లు, హాల్స్ మొ॥గు సౌకర్యంను కల్పించాలి.

**111.** రైతులు తాము పండించిన పంటల ధరలను మార్కెట్లలో నిర్ణయించే అధికారం,హక్కులను రైతు కమిటీలకు (రైతుసంఘాలకు) కల్పించాలి. (ఆకుకూరలు,కూరగాయలు,బియ్యం,పప్పుదినుసులు, పల్లికాయలు,మక్కకంకులు,కందికాయలు,పండ్లు,పూలు, పాలు,పెరుగు,పాలపదార్థములు మొ॥గువాటికి)

**112.** మార్కెట్లలో ఆకుకూరలు,కూరగాయలు,బియ్యం, పప్పుదినుసులు,పల్లికాయలు,మక్కకంకులు,కందికాయలు, పండ్లు,పూలు,పాలు,పెరుగు,పాలపదార్థములు మొ॥గు నవి అమ్ముకునే హక్కును రైతులకు కల్పించాలి.

**113.** నాన్‌వెజ్ (మటన్,చికెన్,ఫిష్ మొ॥వి) ను రైతుబజార్‌లలో అమ్మకుండా చర్యలు తీసుకోవాలి.నాన్ -వెజ్ మార్కెట్లను రైతుబజార్‌లకు దూరంగా నిర్మించాలి.

**ఈవిధంగా రైతులకు తగినన్ని మార్కెట్లను నిర్మించి కేవలం రైతులకే కేటాయించడం వలన** రైతులు అభివృద్ధి చెందుతారు. దళారీవ్యవస్థ 100% నిర్మూలన జరుగుద్ది. ప్రభుత్వానికి పెద్దమొత్తంలో ఆదాయం సమకూరుతుంది.

ఉదా:: అడ్తి వ్యాపారులకు కమీషన్ ఇవ్వాల్సిన ఖర్మ రైతులకు తప్పుద్ది. రైతులు తమ పంటల్ని తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన ఖర్మ తప్పుద్ది.

ఉదా:: రైతులు తమ టమాట బాక్సులను,సోరకాయ బస్తాలను రూ॥ 100 కు అమ్ముకోవాల్సిన ఖర్మ తప్పుద్ది. రూ॥ 300 లకు అమ్మినా అదనంగా ఒక బాక్సు, ఒక బస్తా మీద రూ॥ 200 లాభం వచ్చినప్పుడు ప్రభుత్వానికి ఒక బాక్సుకు, ఒక బస్తాకు రూ॥ 10 నుండి రూ॥ 20 చెల్లించడానికి ఇబ్బంది పడరు. ఇష్టపడతారు.

**రైతుల అన్నిరకాల పంటల ద్వారా 5 సంవత్సరాల్లో వందలు,వేల కోట్ల ఆదాయం ప్రభుత్వంకు లభిస్తుంది. రైతులు రాజులు అవుతారు. జైకిసాన్.**

**రైతులు బాగుంటేనే ఈ ప్రపంచం బాగుంటుంది.**

# రైతుల సమస్యలు (డిమాండ్లు) పుస్తకం ను వ్రాసినవారు

# జంగ చంద్రారెడ్డి (రైతు)


వ్యవస్థాపకుడు & అధ్యక్షుడు

1. ఆకుకూరల,కూరగాయల రైతు జె.ఎ.సి
2. తెలంగాణ రైతు మిత్ర సంఘం (రి)

3. Founder :: www.newsads.org

ప్రపంచ న్యూస్ పత్రికల, న్యూస్‌ఛానెళ్ల, మ్యాగజైన్‌ల కేంద్రం

4. EX :: **Founder - World General Secretary - Media Incharge REDDY JAC**

Mobile & WhatsApp Number ::

**8790020043**

https://www.newsads.org/raithu

చివరి పేజి

# రికేవట్స్

## ఈ పుస్తకంను రైతులందరికి ప్రజలందరికి తెలిసేలా షేర్ చెయ్యండి

**జనాభాలో 70% పైన మనమే.**
**రైతులు, రైతుకుటుంబాలు, కౌలురైతులు, రైతు (వ్యవసాయ) కూలీలు**

https://www.newsads.org/raithu